జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 9,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీస్ డెవలప్మెంట్ పై దృష్టి సారించాలి..

### - వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీస్ డెవలప్మెంట్ పై దృష్టి సారించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, సంబంధిత అధికారులతోజిల్లా కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ మరియు జాయింట్ వర్కింగ్ కమిటి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో ఉన్న ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీస్ రీ ఆర్గనైజేషన్ పై డెవలప్మెంట్ యాక్టివిటీస్ గురించి ,జన ఔషధీ గురించి, ఫార్మర్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ గురించి సవివరంగా చర్చించడం జరిగింది. జిల్లా నుండి కొత్త పిఏసిఎస్ గుర్తించడం జరుగుతుందని, జన ఔషధీ కేంద్రాలను గుర్తించడం ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ నీరజ, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఆర్టికల్చర్ అధికారి ఫిషరీస్ నాగమణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న
# కుమ్మరి వృత్తి

- కళా నైపుణ్యంతో కూడుకున్న వృత్తి కుమ్మరి వృత్తి
- పెంకుటింట్లో నివసించినవారికి మాత్రమే తెలుస్తుంది.
- కుమ్మరి వృత్తి జీవోలను తుంగలో తొక్కుతున్న ప్రభుత్వాలు.
- చట్టసభలో అవకాశం కల్పించాలి
- తె.రా.కు.సం జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామన్న



**పర్వతగిరి,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** మానవ నాగరికత పరిణామ క్రమంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన వృత్తి 'కుమ్మరి వృత్తి, మట్టితో మహోత్తర ప్రయోగాలు చేసి మట్టి పాత్రలకు జీవం పోసింది కుమ్మరి. మనిషి పుట్టుక, చావు, దైవ కార్యాలకు కుండ ఎంత ఉపయోగమో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. మానవ జాతికి తొలి పనిముట్టును అందించడమే గాక, జీవనానికి అత్యవసర నిత్యావసర వస్తువుగా తీర్చిదిద్దిన ఘనత కుమ్మరి ది. పూర్వం మానవుడు మట్టిపాత్రలు మాత్రమే వాడి ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించారు. మనిషి పుట్టుక, చావు కుండలేనిదే పూర్తికాదనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.. పుట్టిన పురిటి బిడ్డకు పురుడు పోసేందుకు, చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాలకు సైతం కుండను వినియోగిస్తారు. ఇలా మనిషి మనుగడకు మట్టి పాత్రలు ప్రధాన పాత్ర పోషించాయని అనడంలో ఎలాంటి సందేహములేదు. మట్టిని కుండగా మలచడంలో నేర్పరితనం ఉంటుంది. సాధారణంగా అది అందరికి సాధ్యం కాదు. పెళ్లిళ్లు, దశ దిన కర్మలు, గ్రామాలలో జరుపుకునే బోనాలు, ఉగాది. జాతరలకు కుమ్మరులు తయారు చేసిన కుండలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు, అన్నం వండుకోవటానికి (బువ్వ గిన్నె) నీళ్లు నిల్వచేయటానికి (గోలెం), నీళ్లు మరగపెట్టడానికి (కుండ), వస్తువులను భద్రపరచటానికి (గాదెలు), కూడారు కుండా, ముంత, దీపపు ప్రమిదలు, కల్లు కుండలు, పెళ్ళిలో అయిరేని కుండలు, గరిగ ముంత, రంజన్లు, మట్టి బొమ్మలు, పూల కుండీలు, నీళ్ళ బుంగలు,..

వివరాలు 2లో..

## ఈ నెల 11న జరిగే జాబ్ మేళాకు పక్కడ్బందీ ఏర్పాట్లు..

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### - సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** ఈ నెల 11వ తేదీన వరంగల్ నగరంలోని సికే నాయుడు కన్వెన్షన్ హల్ లో జరిగే జాబ్ మేళా కు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 9:30 గంటల నుండి జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పై నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రఅటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రత్యేక చొరవ...

2లో..



## మట్టి మాఫియాకు
# మద్దతు ఎవరు..?

- అభివృద్ధి పనుల పేరుతో అక్రమ మట్టి దందా...
- మట్టి దందా కి సూత్రధారులు ఎవరు...?
- పట్టించుకోని ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు....

2

## మట్టి మాఫియా కి మద్దతు ఎవరు...?

**- అభివృద్ధి పనుల పేరుతో అక్రమ మట్టి దందా...**
**- మట్టి దందా కి సూత్రధారులు ఎవరు...?**
**- పట్టించుకోని ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు....**



**నరసింహులపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో విచ్చలవిడిగా మట్టి దంగా మద్దతు ఇచ్చేది ఎవరో.... అభివృద్ధి పనులకు వినియోగం అంటూ అడ్డగోలుగా చెరువులలో.. కుంటలలో మట్టి మాయం... కానీ అభివృద్ధి కనబడడం లేదు అని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి దందా విచ్చలవిడిగా జరుగుతున్న అధికారులు పట్టించుకునే పాపాన పోవట్లేదు పలుమార్లు అధికారులకు సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం చేసిన అధికారులు అందుబాటులో లేకపోవడం గమనార్హం అదే సమయంలో మట్టి దండ జరగడం మండల ప్రజలలో ఎన్నో అనుమానాలకు తావిస్తోంది మట్టి మాఫియాకి మద్దతు ఎవరు.... అధికారులే సూత్రధారుల అనే ఆలోచనలతో స్థానిక ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండల కేంద్రంలోని పెద్ద చెరువులో వందల ట్రిప్పుల మట్టిని అక్రమంగా రవాణా చేసిన పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు అక్రమ దందాపై కంప్లైంట్ వెళ్లిన సరే బేఖాతరు చేయడంతో అధికారులే సూత్రధారులు అనడానికి ఆద్యం పోస్తుంది అందుకు రెవిన్యూ అధికారులు కూడా సరే సరిగా తయారయ్యారు పలుమార్లు సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం చేసిన.. పదుల సార్లు ఫోన్ చేసినా.. స్పందించకపోవడం మండల ఉన్నతాధికారులపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి...అందుకు నిదర్శనంగా గ్రామపంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులకు మట్టిని తరలిస్తున్నామని చెబుతూ ప్రైవేటు వ్యక్తుల స్థలాలలో మట్టి డంపు చేయడం అంతకంతకు పెరిగిపోతుండడంతో మండల కేంద్రంలో మట్టి దందాకు అడ్డే లేకుండా పోయింది స్థానిక అధికారులు కాకుండా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమంగా మట్టిని తరలించిన జెసిబి, ట్రాక్టర్లు, వాటి యజమానులపై, తగు కటిన చర్యలను తీసుకోవాలని మండల ప్రజలు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అనారోగ్య కారణాలతో "ఆశా" కార్యకర్త అస్తమయం



**భీమదేవరపల్లి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :**
మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంటయ్య పల్లె గ్రామానికి చెందిన "ఆశా" కార్యకర్త అంతే అందే స్వరూప అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల పిహెచ్సి వైద్యులు డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు నివాళులు అర్పించారు. స్వరూప కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తోటి ఆశా కార్యకర్తలు ఆమె చేసిన సేవలను కొనియాడుతూ, గుర్తు చేసుకున్నారు.

## నల్లెల అనిల్ ను పరామర్శించిన గంట కళావతి



**పరకాల, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి :** పరకాల మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ నల్లెల అనిల్ కుమార్ గారి తండ్రి ఐలయ్య మంగళవారం మధ్యాహ్నం మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. నల్లెల అనిల్ ను పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కనుమరుగవుతున్న కుమ్మరి వృత్తి..

**పర్వతగిరి,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
మానవ నాగరికత పరిణామ క్రమంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన వృత్తి 'కుమ్మరి వృత్తి, మట్టితో మహోత్తర ప్రయోగాలు చేసి మట్టి పాత్రలకు జీవం పోసింది కుమ్మరి. మనిషి పుట్టుక, చావు, దైవ కార్యాలకు కుండ ఎంత ఉపయోగమో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. మానవ జాతికి తొలి పనిముట్టును అందించడమే గాక, జీవనానికి అత్యవసర నిత్యావసర వస్తువుగా తీర్చిదిద్దిన ఘనత కుమ్మరి ది. పూర్వం మానవుడు మట్టిపాత్రలు మాత్రమే వాడి ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించారు. మనిషి పుట్టుక, చావు కుండలేనిదే పూర్తికాదనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.. పుట్టిన పురిటి బిడ్డకు పురుడు పోసేందుకు, చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాలకు సైతం కుండను వినియోగిస్తారు. ఇలా మనిషి మనుగడకు మట్టి పాత్రలు ప్రధాన పాత్ర పోషించాయని అనడంలో ఎలాంటి సందేహములేదు. మట్టిని కుండగా మలచడంలో నేర్పరితనం ఉంటుంది. సాధారణంగా అది అందరికి సాధ్యం కాదు. పెళ్లిళ్లు, దశ దిన కర్మలు, గ్రామాలలో జరుపుకునే బోనాలు, ఉగాది. జాతరలకు కుమ్మరులు తయారు చేసిన కుండలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు, అన్నం వండుకోవటానికి (బువ్వ గిన్నె) నీళ్లు నిల్వచేయటానికి (గోలెం), నీళ్లు మరగపెట్టడానికి (కుండ), వస్తువులను భద్రపరచటానికి (గాదెలు), కూడారు కుండా, ముంత, దీపపు ప్రమిదలు, కల్లు కుండలు, పెళ్ళిలో అయిరేని కుండలు, గరిగ ముంత, రంజన్లు, మట్టి బొమ్మలు, పూల కుండీలు, నీళ్ళ బుంగలు, ఇంటి నిర్మాణం కోసం పెంకులు, డబ్బులను దాచుకునేందుకు గల్ల గురిగిలను, వేసవి కాలంలో చల్లని నీటిని అందించే కూజాలను తయారు చేసేవారు. శుభ కార్యాలకు సైతం కుమ్మరి కుండలనే వాడుకుంటారు. కొంత మంది అనారోగ్యానికి గురైనప్పుడు సైతం కుమ్మరి కుండలనే వినియోగించేవారు. ఎందుకంటే అంటు వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో ఇవి ఎంతో చోహదపడుతుంటాయి. ఇలా మట్టి పాత్రలను అనేక విధాలుగా ఉపయోగించుకునేవారు.

**అతి సాధారణంగా కనిపించే ఒక కుండ తయారీ వెనుక ఎంతో కష్టం దాగి ఉంటుంది**

ముందుగా చెరువుల్లో రేగడి మట్టిని తీసుకొచ్చి అందులో రాళ్లు లేకుండా జల్లెడపట్టి ఇసుక మాదిరిగా తయారుచేస్తారు. ఎన్ని కుండలు చేయాలనుకున్నారో దానికి ఎంత మట్టి కావాలో అంతే మట్టి ఒకదగ్గర పోసి అందులో కొన్ని నీళ్ళు, సన్న ఇసుక, బూడిద/మసి కలిపి కాళ్లతో బాగా తొక్కి పాత్రలు చేయడానికి అనువుగా ముద్దలు ముద్దలుగా తయారుచేసుకుంటారు. తరువాత ఆ పంట్టి ముద్దలను కుమ్మరి చక్రంపై (సారె) పై చేర్చి పొడుగాటి కర్రతో గిరగిరా రెండు చేతులతో తిప్పుతూ మట్టిని చేతివేళ్ల తో నేర్పరితనం రంగరించి కావాల్సిన ఆకారం వచ్చే వరకు మలిచి తీసి పక్కన పెడతారు. ఆ తర్వాత రాయి, చెక్కతో చేసిన చలపతో సరిసి సరియైన ఆకారాన్ని తీసుకొస్తారు. వాటిని వారం రోజులు ఆరపెట్టి వాము (కొలిమి)లో ఉంచి కాల్చుతారు. ఎండాకాలంలో వేడి తీవ్రత నుండి ఉపశమనం పొందడానికి కుండలను ఎక్కువ వాడేవారు. మట్టి కుండల్లోని నీరు త్రాగడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఎప్పుడైతే మార్కెట్లోకి ఫ్రిజ్ లు వచ్చాయో ఈ కుమ్మరి కుండలకు ఆదరణ గణనీయంగా తగ్గింది. ఫ్రిజ్లో నీటి కంటే మట్టి కుండల్లోని నీళ్లను తాగితే ఆరోగ్యంగా మంచి ఫలితాలు ఉంటాయని పలు పరిశోధకుల అభిప్రాయం. కానీ ఉరుకులు పరుగుల జీవితాలకు అలవాటుపడిన కొందరు కుండ వాడటానికి విముఖత చూపుతున్నారు. అంతేగాక ఇంటి పైకప్పు కనుమరుగైపోతోంది. ఇంటి పై కప్పు కోసం కూడా మట్టితో తయారుచేసిన పెంకులనే వాడేవారు. పెంకుటిళ్లలో ఎండాకాలంలో చల్లగా, చలి కాలంలో వెచ్చగా ఉండడం ఆ ఇళ్ళలో నివసించినవారికి మాత్రమే తెలుస్తుంది. కాలక్రమేణా సిమెంట్ వాడకం పెరగడంతో గ్రామాలలో సైతం పెంకుటిళ్ళు అంతరించిపోతున్నాయి. పర్యావరణానికి ముప్పు కలిగించడంతో పాటు సమస్త జీవరాసులపై దుష్ప్రభావం చూపే ప్లాస్టిక్ వస్తువులు విరివిగా మార్కెట్లను ముంచెత్తుతుండడంతో కుమ్మరులు తయారు చేసే మట్టి పాత్రలకు ఆదరణ కరువైంది.. కుమ్మరులు ఒకప్పుడు ఊరి చెరువులో నుండి తామే స్వయంగా మట్టితెచ్చుకుని తక్కువ ఖర్చుతో కుండను తయారు చేసినప్పటికీ అప్పట్లో బాగా గిరాకీ ఉండడంతో లాభసాటిగా ఉండేది. కానీ ఈరోజుల్లో రోజంతా కష్టపడి కుండలు చేస్తే కనీసం రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదు.. అయినాసరే వృత్తిపై మమకారంతో అమ్ముకుందా మంటే గిరాకీ ఉండడం లేదు. బతుకుదెరువు కోసం ఇతర వృత్తులపై ఆధారపడి జీవనం సాగించాల్సిన పరిస్థితులు నెలకొనడంతో వృత్తినే నమ్ముకున్న కుమ్మరి జీవితం నేడు అగమ్యగోచరంగా తయారైంది.

రాష్ట్రంలో ఎక్కువ ఓటర్లు ఉన్న బి.సి కులాల జీవోలను అమలు చేసినట్లుగా కుమ్మరి కులానికి సంబంధించిన జీవోలను మాత్రం అమలు చేయకుండా తుంగలో తొక్కారని కుమ్మర్ల నుండి ఆరోపనలు ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు ఎంతో కొంత పట్టించుకున్నా కానీ తెలంగాణ వచ్చిన తర్వాత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కుమ్మర్ల వృత్తి పై నైపుణ్య శిక్షణలు, ఆధునిక పనిముట్ల గురించి పట్టించుకోలేదని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఎంతో కళా నైపుణ్యంతో కూడుకున్న కుమ్మరి వృత్తి ఆదరణ కరువై ఇలా అంతరించిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. ఇవ్వాళ కుమ్మరి వృత్తి జీవితం కుదేలయింది. స్టీల్, ప్లాస్టిక్, జర్మన్ సిల్వర్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో ఖాళీ కడుపులతో వెలవెల బోతోంది. కాలచక్రంతో పోటీపడలేక మట్టి కుండ కనుమరుగైపోతుంది.

**చట్టసభలో అవకాశం కల్పించాలి..**

వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయవాడకు చెందిన ఐలాపురం వెంకయ్య కు ఎమ్మెల్సీ కేటాయించడం ద్వారా! కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న ఐలాపురం వెంకయ్య కుమ్మరి కులస్తుల పరిస్థితులను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎంతో కొంత న్యాయం చేశారని అన్నారు. అలాగే ప్రభుత్వం కూడా కుమ్మరి వృత్తి చేసే వారిని ఆదుకున్న సంఘటనలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత తక్కువ ఓటర్లు ఉన్నారనే ఆలోచనతో గత ప్రభుత్వము కుమ్మరి కులస్తుల గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. ఎక్కువ ఓటర్లు ఉన్నారనే ఆలోచనతో పద్మశాలి, గౌడ కులస్తులకు 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యంతో పాటు, ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించిందని, అలాగే ముదిరాజులకు చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణి, యాదవులకు గొర్రెల పంపిణితో పాటు మంత్రి వర్గంలో చోటు కల్పించడం చేసిందని గుర్తుచేశారు. ఇప్పటికైనా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మరి కులస్తుల కష్టమైన వృత్తిని గుర్తించి 50 సంవత్సరాలకే పెన్షన్ తో పాటు, 5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యము, రాజీవ్ యువ కిశోర్ పథకంలో ప్రాదాన్యత, కనీసం ఒకరికి ఎం.ఎల్.సి గా అవకాశం కల్పించాలని కోరారు.

# ఈ నెల 11న జరిగే జాబ్ మేళాకు పక్కడ్బందీ ఏర్పాట్లు..

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):**
ఈ నెల 11వ తేదీన వరంగల్ నగరంలోని సికే నాయుడు కన్వెన్షన్ హల్ లో జరిగే జాబ్ మేళా కు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 9:30 గంటల నుండి జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పై నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని వరంగల్ జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించాలనే ముఖ్య ఉద్యేశ్యంతో టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు అంకితభావంతో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రణాళిక బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. 60కు పైగా వర్చుసా, జంపాక్, ఫ్యాక్ కోన్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొని వేలాది మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్న నేపధ్యంలో మెప్మా, డిఆర్డీ ఓ, జిల్లా సంక్షేమ, యువజన శాఖలు, ఉపాధి కల్పన తదితర సంబంధిత శాఖల ద్వారా నిరుద్యోగ యువత పెద్దఎత్తున నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనితోపాటు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి వేసవి దృష్ట్యా జాబ్ మేళాకు హాజరయ్యే వారికి ఇబ్బందులు కలుగకుండా భోజనం, మంచి నీటి సౌకర్యం, అంబులెన్స్, ఆరోగ్య శిబిరం, నిరంతారాయ విద్యుత్తు, అగ్నిమాపక యంత్రాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కాగా, ఇటీవల మంత్రి శ్రీమతి కొండా సురేఖ క్యూఆర్ కోడ్ తో గల పోస్టర్ విడుదల చేశారని, వరంగల్ జిల్లా నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకొవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఏసీపీ. నందిరామ్ నాయక్, జిల్లా అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. 40

## గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిన బిజెపి

**-సిపిఎం అధ్వర్యంలో ఖాళీ సిలిండర్ లపై వంట పాత్రలు పెట్టి వినూత్న నిరసన**



**గార్ల, ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను మరో యాభై రూపాయలకు పెంచి పేదలు, సామాన్యుల నడ్డి విరుస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎ.సత్యవతి లు ఆవేదన వెలిబుచ్చారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం అధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో ఖాళీ సిలిండర్ లపై వంట పాత్రలు ఉంచి వినూత్న రీతిలో రాస్తారోకో నిర్వహించారు .పియం మోడీ మహిళల కు ఉచిత గ్యాస్ కనెక్షన్ లు అంటూ ప్రచారం చేసి ఇప్పుడు ఇష్టమైన రీతిలో సిలిండర్ ధరలు పెంచుకుంటూ సబ్సిడీ, సబ్సిడీ యేతర వినియోగ దారులు,సామాన్య ప్రజ లపై మరో భారం పెంచారనీ అందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన సిలిండర్ ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో చేసిన ఈ అందోళన కార్యక్రమం లో సిపిఎం నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు,ఎ.వీరాస్వామి,టి.రమా,ఎస్.కె.మౌలానా, ఎ.రామకృష్ణ,కె. రామకృష్ణ,ఉమావతి,కె.సుజాత, పద్మ, కోటయ్య, సాయి,వి.రణధీర్,వి.సాయి, మహిళలు, కార్యకర్తలు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**



**గార్ల, ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం ఒకేసారి 50 రూపాయలు పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక చాపల మార్కెట్ సెంటర్లో దర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గృహ వినియోగదారులు వినియోగించే సిలిండర్ ధర 50 రూపాయలు పెంచడం తో రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలు, వీరు కాకుండా మరో పదకొండు లక్షల మంది ఉజ్వల లబ్ధిదారుల పై కూడా ఈ ఆర్థిక భారం ప్రభావం పడుతుందని, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమరులు ధరలు భారీగా తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సంకాలను పెంచుకుంటూ ప్రజలకు కలిగే ప్రయోజనాన్ని కేంద్ర ప్రభుత్వమే తన ఖాతాలో వేసుకుంటూ వాహనదారులకు ఎలాంటి ప్రయోజనం చేకూరకుండా చేస్తున్నాయని విమర్శించారు2014తో పోల్చితే అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు 41% మేర తగ్గిన తరుణంలో ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించడానికి బదులు రెండు రూపాయల చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచడాన్ని ప్రజలను మోసం చేయడమేనని అన్నారు . సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రాగం రమేష్,మాగం లోకేష్, ధూపాటి జనార్ధన్,దారావత్ వీరన్న,ఇరుగు వెంకటేష్ , ధూపాటి ప్రవీణ్,తేజావత్ రమేష్,బాల, పాల్గొన్నారు.

## మొండ్రాయి మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్ సేన అధ్యక్షుడు నరేష్

**సంగెం,ఏప్రిల్08(ప్రజాజ్యోతి):**



మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి మాతృ మూర్తి మాజీ సర్పంచ్ పెండ్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ మంగళవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చిర్ర సుమన్ గౌడ్,బిఆర్ఎస్ యువజన నాయకులు గువ్వ రాజేష్,పోశాల ప్రవీణ్,ఐలోని అభిషేక్ పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

**- రెవిన్యూ, అగ్రికల్చర్ అధికారుల సమన్వయంతో పంట నష్టం అంచనా వేస్తాం**
**లిజిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి**



**మంగపేట ఏప్రిల్ 08 ప్రజాజ్యోతి:**
మండలంలోని నర్సింహాసాగర్, మోట్లగూడెం, మల్లూరు తదితర గ్రామాలలో సోమవారం సాయంత్రం కురిసిన వడగల్ల వానకు పూర్తిగా వరి పంట, కల్లాలలోని మిర్చి పూర్తిగా తడిసి దెబ్బతిన్న విషయం మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్ళగా సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చొరవ చూపుతామని మూడు రోజుల పాటు రెవిన్యూ, అగ్రికల్చర్ అధికా రుల సమన్వయంతో పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేధిక పంపుతామని తెలిపారు. వీరి వెంట తహశీల్దార్ తోట రవీంధర్, ఎంపీడీవో భద్రు నాయక్, మండల వ్యవసాయ అధికారి చేరాలు, ఎంపీఓ మమత, సొసైటీ చైర్మెన్ తోట రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## 356 సర్వే నెంబర్ గల భూములకు పట్టాలు పాస్ బుక్స్,ఇవ్వాలి

**-లింగగిరి లో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని**
**-సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జి నాగయ్య**



**చెన్నారావుపేట,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
చెన్నారావు పేట మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య గారు పాల్గొని మాట్లాడుతూ చెన్నారావు పేట మండలం పరిధిలో ఉన్నటువంటి చేన్నరావు పేట నెంబర్ వన్ కాలనీ, ఖాదర్ పేట, జోజిపేట , లో ఉన్న 356 సర్వేనెంబర్ గల భూములకి పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వాలని గత 50 సంవత్సరాల నుండి రైతులు భూమిపై కాస్తు చేసు కుంటున్నప్పటికిని ఇప్పటివరకు రైతులకు పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వకపోవడం చాలా విడ్డూంంగా ఉందని అన్నారు భూములకు పట్టాలేక ,రైతుబంధు ,రైతు భరోసా రుణమాఫీ, క్రాఫ్ లోన్లు , రావడం లేదని అని మండిపడ్డాడు 1971లో ఇందిరాగాంధీ హయాంలో రైతులకు బావులు తవ్వించి, ఎడ్ల బండ్లు ఇచ్చారని 1991, 2001, 2005 ఈ యొక్క భూములు అ సైడ్ చేయబడ్డాయని అన్నారు తరవాత లావును పట్టగా ఉన్నాయని అన్నారు. అలాగే లింగగిరి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసె లకు పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి, పరికి మధుకర్, చెన్నారావు పేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు బిల్లా భూపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అబ్బ దాసి అశోక్, చేనురు యాకయ్య, రాజు, మొర్రి శ్రీను,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

**ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ని ఏర్పాటు చేయాలి.-మాళోత్.శాంతికుమార్**



**గార్ల, ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
ఉద్యమ రూపకల్పనకై గార్ల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గుగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతి కుమార్,కెలోత్ సాయి కుమార్, శ్రీకాంత్ లు హాజరై మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పార్లమెంట్ పరిధిలో ఉన్న ఒకే ఒక పిజి కళాశాలకు సొంత భవనం లేక,రెగ్యులర్ స్టాఫ్ లేక ఎత్తివేసే కుట్ర జరుగుతుందని దీనిని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పూర్తిగా ఖండిస్తున్నామని శాంతి కుమార్, సాయికుమార్ ,శ్రీకాంత్ లు తెలిపారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం గుగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. భారతదేశం లోని అతిపెద్ద గిరిజన జిల్లా మహబూబాబాద్,పార్లమె ంట్ పరిధిలో నడుస్తున్న ఉన్నత విద్యను గిరిజన,దళిత విద్యార్థులకు దూరం చేసేందుకు అధికారులు ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని,ఉన్నత విద్యాను అభ్యసించే విద్యార్థుల కు సరైన భవనం లేక,రెగ్యులర్ స్టాఫ్ లేక విద్యకు కు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్ర భుత్వాలు పీజీ కళాశాలకు 7 ఎకరాల భూమిని కేటాయి ంచిందని, భవన నిర్మాణాని కి అంచనా రూపంలో నిధులు కేటాయించిన,అందు లో భవనాన్ని నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు కళాశా ల నిర్మించకపోవడం అంటే విడ్డూరమైన చర్యని కొని యాడారు. తక్షణమే ఇప్పటికైనా అధికారులు స్పందిం చి కళాశాల నిర్మాణం చేపటాలని,స్టాఫ్ ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు .లేనియెడల భారత ప్రజా తంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరా టాలు నిర్వహిస్తామని అవసరమైతే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. గార్ల మండలంలో ఎస్ఎం హెచ్ వసతి గృహం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం జూనియర్ కళాశాల చుట్టు ప్రహరీ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,పక్కనే ఉన్న డోర్నకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రతి మండలానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నునావతు సాయి,డోర్న కల్ మండల నాయకులు నరేష్,వినయ్,రాజేష్, యుగేంధర్, తరుణ్,హరిచందర్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా సంగెం రమేష్



**చెన్నారావుపేట,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం చెన్నారావు పేట మండలం జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు ప్రకటించిన జిల్లా అధ్యక్షులు, నర్సంపేట ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రమేష్ అన్నారు. మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ దుగ్గొండి,సంకటి శ్రీనివాస్ గౌడ్,సదయ్య లు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్యను పరామర్శ



**రాయపర్తి, ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని ,ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం ,మైలారం గ్రామానికి చెందిన,రాయపర్తి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య గత కొద్దిరోజుల క్రితం ఆనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం మైలారం గ్రామంలో ఇంటి వద్ద విశ్రాంత తీసుకుంటుండగా వారిని పరామర్శించి,కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలి అని ఆకాంక్షించిన తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్,ఈదులకంటి రవీందర్ రెడ్డి,మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

**సోతుకు. ప్రవీణ్ సిపిఐ పట్టణ కార్యదర్శి**
**అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ నాయకుల నిరసన**

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట సిలిండర్ గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం దారుణం అన్నారు. పేద ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే ఆదుకోవాల్సినటువంటి ప్రభుత్వాలు ఇష్టనూ సారంగా ధరలు పెంచుకుంటూ పోతున్నారని అన్నారు. ధరలను అదుపు చేయలేని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి అని కోరారు. పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక, రోజువారి కూలీ వేతనం పెరగలేక నాన్న అవస్థలు పడుతుంటే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యవసల ధరలను పెంచుకుంటూ పేద ప్రజలను రోడ్డు మీద పడేలా చేస్తుందన్నారు. వెంటనే గ్యాస్ సిలిండర్ ధరలను, నిత్యవసరాల ధరలను తగ్గించకపోతే సిపిఐ పార్టీ




ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని ప్రవీణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్,నేరెళ్ల జోసెఫ్, అస్లాం, మంచినీళ్ల వైకుంఠం, దొంత రబోయిన హరీష్ శివ కృష్ణ, మేడి శేఖర్,గోలి లావణ్య, పుప్పాల వనిత, గడ్డం సరూప, పల్లెల రజిత, వాసం రజిత, పోతుగంటి స్వప్న, ఇటుకల శ్రీలత, సుభద్ర, పాండవుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి

**-రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

**రాయపరి,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారంఏ.ఐ.సీ.సీ , టీ.పీ.సీ.సీ, స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రేడ్డి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత గా గుర్తించాలని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి.దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం అవ్వాలి అనే ఉద్దేశ్యంతో రాయపర్తి మండలం బురహాన్ పల్లి గ్రామము నుండి కొండూర్ మీదగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించగాముఖ్య అతిథులుగా పాదయాత్ర రాయపర్తి మండల ఇంచార్జ్ అస్రఫ్ పాల్గొన్నారు. పాదయాత్ర భురహన్ పల్లి గ్రామం నుండి కొండూర్ మీదుగా కొనసాగగా, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకు ఒదాం, దేశాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రేడ్డి మాట్లాడుతు భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్



సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకుతెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,భూరహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, కొండూరు గ్రామపార్టీ అధ్యక్షుడు గిరగాని రాజు,మండల ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,యువజన నాయకులు పాల్గొన్నారు.

## రహదారికి అడ్డంగా విరిగిపడ్డ భారీ వృక్షం



**బయ్యారం,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో రాత్రి సమయంలో పాఖల బ్రిడ్జి సమీపంలో ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి పై భారీ వృక్షం రహదారికి అడ్డంగా విరిగిపడింది. ఈదురు గాలులతో సోమవారం రాత్రి సమయంలో వీచిన వర్షానికి పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. వెంటనే స్పందించిన బయ్యారం ఎస్ఐ తిరుపతి తన సిబ్బంది విజయ్,మోహన్,కిరణ్ తో కలిసి రోడ్డు అడ్డంగా పడిన వృక్షాన్ని రోడ్డుపై నుంచి తొలగించి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చేశారు. రాత్రి సమయంలో పోలీసులు చేసిన మంచిపనికి పోలీసులను పలువురు అభినందించారు.

## ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు

**-విభిన్నరీతిలో శుభాకాంక్షలు తెలిపిన అభిమని**



**నరసింహులపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** డోర్నకల్ నియోజకవర్గం లో కిసాన్ పరివార్ సంస్థ అధినేత నానావత్ భూపాల్ నాయక్ పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి అందులో భాగంగా నియోజకవర్గంలోని నరసింహుల పేట మండల కోఆర్డినేటర్ చెలిమిల్ల గణేష్ తన అభిమాన నాయకునికి నానావత్ భూపాల్ నాయక్ చిత్రపటాన్ని విభిన్న రీతిలో చిత్రీకరించి భూపాల్ నాయక్ కు బహూకరించి. జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గడిచిన కొంతకాలంలో కిసాన్ పరివార్ సంస్థ రైతులకు, ప్రజలకు పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వారి యొక్క ఉదార మనస్తత్వాన్ని చాటుకున్నారు. అందులో తాను కూడా ఒక భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు భూపాల్ నాయక్ మా యొక్క మండల కేంద్ర అభివృద్ధికి పేద ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా ముందు ఉంటారని కిసాన్ పరివార్ అనే సంస్థ రైతులకు పేద ప్రజలకు అండగా నిలిచి వారి యొక్క ప్రతి సమస్యను తీరుస్తూ ఉంటుందని అందుకు మా అభిమాన నాయకుడు నానావత్ భూపాల్ నాయక్ ఎల్లవేళలా కృషి చేస్తారని కొనియాడారు జనం మెచ్చిన నాయకుడని జనం గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోయే నాయకుడు మా భూపాల్ నాయక్ అని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు ఈ పుట్టినరోజు కార్యక్రమంలో మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఊట్లతోగు గుత్తికోయగూడెంను సందర్శించిన ఆర్ డబ్ల్యుఎస్ డిఈ సునీత



**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామ శివారు లోని అటవీ ప్రాంతంలో గల ఊట్ల తోగు గోత్తికోయ గూడెంను ఆర్ డబ్ల్యుఎస్ డిఈ సునీత మంగళవారం సందర్శించారు. సుమారు 10 కిలో మీటర్ల మేర అటవీ ప్రాంతంలో బండిపై వెళ్లిన డిఈ సునీత ముందుగా గ్రామస్తులతో మాట్లాడి తాగు నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తాగునీటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీంచారు. అనంతరం డిఈ సునీత గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గుత్తికోయ గుడాల్లో తాగు నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశ్యంతో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గుత్తికోయ గూడాల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే తాము ఊట్లతోగు గుత్తి కోయగూడెంను సందర్శించటం జరిగిందని అన్నారు. తాగు నీటి వసతి కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించటం జరిగిందని పేర్కొన్నారు. ఆమె వెంట ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపినే

**-మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయక్**



**బయ్యారం, ,ఏప్రిల్ 8. ప్రజా జ్యోతి** తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాంచందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ క్రియాశీలక సభ్యత్వ ఇంచార్జి రాంచందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అనుకూలంగా పనిచేస్తూ ప్రపంచ దేశాల మన్నలను పొందుతుందని అన్నారు. గ్రామ గ్రామాన బూతు స్థాయిలో బిజెపి పార్టీని తీసుకపోవాలని బిజెపి సంక్షేమ పథకాలను అందరికీ వివరించి క్రియాశీలక సభ్యత్వమునకు ప్రతి నాయకుడు కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు బిజెపి పార్టీ విస్తృత సమావేశాలు గ్రామ గ్రామాన నిర్వహించి పార్టీ సభ్యత్వం చేపించాలని క్రియాశీల సభ్యులు అందరూ ఆచరించి పనిచేయాలని కోరారు. బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ చంద్రయ్య,వన్నం రామారావు,తు మ్మల శ్రీనివాస్,ఉపేంద్ర,దిడ్డి వీరబాబు,అక్షయ్ రవి రాథోడ్,రాంమూర్తి పాల్గొన్నారు.

## కొలను పెల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-ఏపిఎం కిరణ్ కుమార్**

**రాయపర్తి, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి** బుధవారం ఉదయం 11 గంటలకు రాయపర్తి మండలం లోని బురహాన్ పల్లి గ్రామము లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను స్థానిక పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అని రాయపర్తి మండలం ఏపిఎం కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సకాలంలకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలి

-గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్



**మరిపెడ,ఏప్రిల్08(ప్రజాజ్యోతి)**
గత ఆరు నెలల నుండి గ్రామపంచాయతీ ఉద్యోగులు అండ్ హెల్పర్లకు జీతాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,వాటిని వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మరిపెడ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ జానీమియా,అలవాల యాదగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీ ఓ సోమ్లా నాయక్ కు బుధవారం సమ్మె నోటీసులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బడ్జెట్ కేటాయింపులు చేసి గ్రీన్ కార్డు ద్వారా ఉద్యోగులకు వేతనాలు అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు పాత పద్ధతి విధానాన్ని కొనసాగించాలన్నారు. కార్మికుడు చనిపోతే ఆయన స్థానంలో వాళ్ళ కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. చనిపోయిన ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి ఎక్స్గ్రేషన్ కింద రూ:20 లక్షల రూపాయలను అందించాలనికోరారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ: 5 లక్షలరూపాయలు ప్రభుత్వం చెల్లించాలన్నారు. గత ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నోటీస్ అందించి సమ్మె లోకి వెళుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, యాకుబ్,సిహెచ్ శ్రీనివాస్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**చిట్యాల(ప్రజా జ్యోతి)ఏప్రిల్ 08,**
మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం (నేడు) మండలంలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సదస్సును వినియోగదారులందరు సద్వినియోగం చేసుకోవాలని టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ వేణుగోపాల చారి తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన మీటర్లు మార్చుట, లో వోల్టేజ్ హెచ్చుతగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం వంటి సమస్యలను పరిష్కరించు కోవచ్చని తెలిపారు. ఉదయం 10 నుండి 1 గంట వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అందుకుతండాలో ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు

-ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 8,**
మండలంలోని అందుకుతండాలో లంబాడా, గిరిజనులు జరుపుకునే సీత్లా భవాని పండుగ వేడుకలు మంగళవారం గ్రామ పొలిమేరలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు గ్రామానికి చెందిన లంబాడా కులస్తులు డప్పు చప్పుళ్లు, మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. సీత్లా భవాని దేవాలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. సీత్లా భవాని పండుగను ప్రతి ఏటా లంబాడా, బంజార కులస్తులు జరుపుకునే పండుగ సీత్లా భవాని పండుగ అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి సీత్లా భవాని పండుగను నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. అనంతరం గ్రామంలోని లంబాడా కులస్తులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# అధికారులు ఆదామరిచారని..

-ఆక్రమణకు మళ్లీ తెర లేపిన రియాల్టర్లు



**నర్సంపేట/ఏప్రిల్ 8/ప్రజాజ్యోతి**
నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారి నెక్కొండ రోడ్డుకు ఆనుకొని ఉన్న కాకతీయ నగరం ఆనుకుని ఉన్న సర్వేనెంబర్ 601 గల ప్రభుత్వ భూమిలో సిపిఎం పార్టీ వాళ్లు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ఈ భూమి నర్సంపేట - నెక్కొండ ప్రధాన రహదారికి అనుకుని ఉండటంతో మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు ఆ స్థలాన్ని కబ్జా చేసి సొమ్ము చేసుకుం టున్నారని గతంలో దినపత్రికలలో ప్రచురితమయ్యాయి వార్తా కథనాలకు స్పందించిన అధికారులు సర్వే నెంబర్ 601 ప్రభుత్వ భూమిని పరిశీలించి చర్యలు చేపట్టారు. అధికారుల చర్యలకు వెనక్కు తగ్గిన రియటర్లు, అధికారులు ఆదామరిచా రని మళ్లీ ఆక్రమణకు పూనుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఎమ్మార్వో వివరణ**
ప్రభుత్వ భూమి అక్రమార్కులు ఆక్రమిస్తున్నారని విషయం మా దృష్టికి వచ్చిందని, గతంలో చర్యలు తీసుకున్నాము,వారికి తగు సూచనలు ఇచ్చాము,అయినా మళ్లీ క్రమనకు గురవుతున్న విషయం పునరావృతం అవుతుందనే సమాచారం అందిందని సంబంధిత అధికారులను ఘటన స్థలానికి పంపించడం జరిగింది. మా అధికారులు చెప్పిన వివరాల ప్రకారం అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారిపై కేసు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.

## సారు కార్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేస్తాండు అందరూ తప్పకుండా రావాలి..

-ఈ నెల 27న రజతోత్సవ సభ.. జనం లక్షలాదిగా తరలి వెళదాం..
-25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం..
-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**డోర్నకల్, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**
డోర్నకల్ మండల కేంద్రంలో గొల్లచర్ల బిక్షం రెడ్డి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన సమీకరణ కోసం పట్టణ అధ్యక్షుడు కత్తెరసాల విద్యాసాగర్, పిఎసిఎస్ చైర్మన్ చే రెడ్డి బిక్షం రెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ రెడ్యానాయక్ మాట్లాడుతూ ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. మన పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు, నాడు కెసిఆర్ చేసిన పనులే మనకు శ్రీరామరక్ష అన్నారు. ఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి వారందరికీ అండగానేనున్నాను, పార్టీ ఉంటుందన్నారు. తండాలనుగ్రామపంచాయతీలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మన కేసీఆర్ అన్నారు.

కెసిఆర్ ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదు అన్నారు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోసపోయి కాంగ్రెస్కు ఓటేసారని వారికి అర్థమైంది వారిని కూడా చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి



మనం అండగా నిలిచి ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం మనందరికీ ఉందన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో మన సత్తా చాటల్సిన బాధ్యత ఉందన్నారు. రానున్నది మన ప్రభుత్వమే కెసిఆర్ ని మరల ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన బాధ్యత ఉందన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.
ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్అనితేలిపోయిందన్నారు. ప్రజలుకూడ కాంగ్రెస్ బోగస్ హామీలునమ్మి, మోసపోయామని గ్రహించారు. ప్రజలకు భయపడే స్థానిక సంస్థ ఎన్నికలకునిర్వహించలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రజతోత్సవ సభకు డోర్నకల్ నియోజకవర్గం నుండి నుండి 10వేల మంది పార్టీ శ్రేణులు తరలి తరలి రావాలన్నారు . పార్టీ నాయకులు కొంతకాలంఓపిగ్గాఉండాలన్నారు. రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిందిలేదన్నారు. మీకు అండగా నేనుంటానని అన్నారు. ఈ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు.. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ డిఎస్ బాలు నాయక్, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మన్యూ ప్యాట్నీ, మాజీ సర్పంచ్లు బోసు వెంకన్న, బానోత్ పాండు నాయక్, బాలాజీ నాయక్, శ్రీను నాయక్, పగడాల అంజయ్య, సమ్మిరెడ్డి, తేజావత్ రాజు నాయక్, గూగులోత్ శంకర్ నాయక్,డిఎస్ శంకర్, నంజ్యల మధుసూదన్ రావు, రాయల వెంకటేశ్వర్లు, రాయల నరేష్ బాబు, కాడెం బాబు,నూకల ఉపేందర్,లాయర్ రమేష్, భూక్యా శ్రీను (హూన్య), బోడా రమేష్, ఆంగోతు లక్ష్మ, కాడెం ప్రశాంత్, కొర్ని సంతోష్, బురగల శరత్ పోటు జనార్ధన్, కొండేటి శేఖర్, పిట్టల వీరబాబు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జంపాల పిచ్చయ్య సంతాప సభకు హాజరైన పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.

-ప్రముఖ న్యాయవాది విశ్వజంపాల

**బయ్యారం, ఏప్రిల్ 8. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపాల పిచ్చయ్య గారు అనారోగ్యంతో మరణించారు. ఈ రోజు జరిగిన వారి దశ దిన కర్మలకు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది విశ్వజంపాల హాజరై జంపాల పిచ్చయ్య చిత్రపటానికి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,విశ్వజంపాల మాట్లాడుతూ జంపాల పిచ్చయ్య గ్రామంలో అందరి మన్ననలను పొందారని, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేసే వారిని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు,కుటుంబ సభ్యులు,బంధువులు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ గాలి వర్షానికి నేలరాలిన మామిడికాయలు

- ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి:తోకల వెంకన్న



**బయ్యారం ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం: ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలని బాలాజీ పేట గ్రామ మామిడి రైతు తోకల వెంకన్న అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి, గాలుల కు మామిడికాయలు మొత్తం రాలిపోయా యని, సుమారు రెండు ఎకరాల మామిడి తోటకు 2 లక్షల నష్టం వాటిల్లిందని, తీరా కాపు దశకు వచ్చాక, మా మిడి కాయలు మొత్తం రాలిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. తన లాంటి పెద రైతులను ప్రభుత్వ మే ఆదుకొని నష్టపరిహారం అందించాలని, పేర్కొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే...సన్నబియ్యం పథకం

-సురేష్‌నాయక్

కొడకండ్ల రూరల్ ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చి ందని కోడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి ల ఆదేశానుసారం మంగళవారం మండలంలోని మొండ్రాయి గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ... పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే భేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించే దుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఏఎంసి మాజీ డైరెక్టర్ తండా రమేష్



,గుడిగంటి వెంకన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రామ్ కుమార్ ,మల్లెబోయిన నరేందర్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, కనుక అంజయ్య ,నలువాల నరసయ్య ,బుగ్గల బిక్షం , వీరస్వామి, కొమ్ము శ్రీనివాస్,మహిళా నాయకురాలు శోభ,చించు అలియా ,తదితరులు పాల్గొన్నారు.

# కుంటపల్లి గ్రామంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమం..!

-కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది..

-కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ యాకూబ్

సంగెం,ఏప్రిల్08(ప్రజాజ్యోతి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ యాకూబ్ అన్నారు.మంగళవారం రోజున మండ లంలోని కుంటపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమ నిర్వహించారు. వారు మాట్లాడుతూ. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అన్నారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపిఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు.దేశ వ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మదత కేశవులు,ఎనుమాముల మార్కెట్



డైరెక్టర్లు అచ్చ నాగరాజు,నరసింహానాయక్,మండల సమన్వయ కమిటీ సభ్యులు గుమ్మడి హరిబాబు,కందకట్ల నరహరి,కాగితాల జగన్నాచారి,కిషోర్ యాదవ్,గ్రామ మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా,మండల నాయకులు జున్న రాజమల్లు యాదవ్,ఎలుగోయ లింగయ్య,గుండాల మొగిలి,జున్నదేవేందర్,జున్న యాకయ్య,జున్న రమేష్,రౌతు వరదరాజులు,జున్న రాజ్ కుమార్,గోపతి మల్లయ్య,జక్కు మహేందర్, యూత్ నాయకులు కావటి రాజు యాదవ్,జక్కు శ్రీనివాస్,నాయకులు పుల్ల ఎల్లయ్య,పులిపాటి మధు చిర్ర సునీల్,నాయకులు వివిధ గ్రామాల నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతి చక్రం పురస్కారంలో అవార్డు అందుకున్న నర్సంపేట డిపో

- ఉద్యోగులను అభినందనలు తెలిపిన డిపో మేనేజర్



నర్సంపేట,ఏప్రిల్ 8/ప్రజాజ్యోతి

వరంగల్ రిజియన్ యందు ఆర్ ఎం విజయ బాను ఆధ్వర్యంలో ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాలు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట డిపో ఉద్యోగి డ్రైవర్ హరిసింగ్ బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకుని డిపో ఆదాయానికి కృషి చేసినందుకు వరంగల్ రిజియన్ అధికారుల సమక్షంలో అవార్డు అందజేశారు. ఎక్కువ ఇన్సెంటివ్ తీసుకుని డిపో ఆదాయం పెంచడం, రిజియన్ అధికారుల నుండి అవార్డు తీసుకున్న డ్రైవర్ హరిసింగ్,డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ, అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, మహేష్ కుమార్, పి ఓ సైదులు, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, .ఎం.ఎఫ్ ప్రభాకర్, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, బండి బాబు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ రోడ్డుకు మరమ్మతులు



గణపురం ప్రజా జ్యోతి ఏప్రిల్ 08

గణపురం మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం గణపురం బస్టాండు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది జెసిబి సహాయంతో సిసి రోడ్డు పై తవ్వకాలు చేపట్టారు. రోడ్డు కింది భాగంలో పగిలిన పైప్ లైన్ కు మరమ్మతులు చేశారు. రోడ్డు లోపల నల్లా పైపు పగిలిపోవడంతో రోడ్డు పైనుండి లీకేజీ నీరు ప్రవహిస్తుంది. మంగళవారం చేపట్టిన మరమ్మతు పనులతో లీకేజీ నిలిచిపోయింది. లీకేజీగా ఉన్న పైపును పంచాయతీ సిబ్బంది పూర్తిగా డమ్మీ చేశారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టడం పట్ల స్థానికులు పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజవర్గ అధికారులతో సమీక్షా సమావేశం.

-వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



నర్సంపేట,ఏప్రిల్8,ప్రజాజ్యోతి

నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోకవర్గంలోని ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, ఎంపీడీఓలతో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశం చారు. నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, హరీశ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు దేవేందర్ రెడ్డి, అజహర్,పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్,అన్ని మండలాల, ఎంపీడీవోలు,ఏఈలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరిన లక్మమారి

# కాపు సంఘం గ్రామ అధ్యక్షుడు అనుముల రాజు



సంగెం,ఏప్రిల్08(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల నియోజకవర్గ బీజేపీ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.మంగళవారం రోజున మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన లక్మమారికాపు అధ్యక్షుడు అనుముల రాజు బీజేపీ పార్టీలో చేరగా వారికి పరకాల నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు డి.చంద్రమౌళి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,మైనార్టీ నాయకుడు రహమతుల్లా,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,నీరటి రాజు,యాదగిరిరావు,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం నిర్వహించిన "లోహిత తండా పాఠశాల"

-ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించడం ద్వారా విద్యాహక్కును వినియోగించుకోవడంతో పాటు కుటుంబాల ఆర్థిక పరిపుష్టి లభిస్తుంది

-సంగెం మండల ఎంఈఓ గుగులోత్ రాము



సంగెం,ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):

మండలంలోని ఎల్.ఎల్.తండా గ్రామంలో బడిబాట కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థులచే తెలుగు,ఆంగ్లం గణిత సామర్థ్యాలు ప్రదర్శింపచేసి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ ప్రైవేట్ బడికి వెళ్లే ముగ్గురి విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపుతామని తెలిపారు.మండల విద్యాధికారి గుగులోతు రాము మాట్లాడుతూ.. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో నియమించబడ్డారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించడం ద్వారా విద్యాహక్కును వినియోగించుకోవడంతో పాటు కుటుంబాల ఆర్థిక పరిపుష్టి లభిస్తుదన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.ఎం. రమాదేవి,ఉపాధ్యాయుడు టి.ఏకాంబరం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత గ్రామ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**హనుమకొండ, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
నగరంలోని హనుమకొండ శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో యుకేజి మరియు 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని, అదేవిధంగా విద్యార్థులు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి, ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుందని కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారని, కానీ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ అనేది యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, డీన్ శ్రీరామ్ ప్రసాద్, ప్రైమరీ ఇంచార్జ్ షాహిన్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలోని మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించాలి

**-బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్**



**గణపురం ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని కోటగుళ్లలో టూరిజం ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించాలని బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభమైందని పనులు పూర్తయి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ప్రారంభించడం లేదన్నారు దీంతో కోట గుళ్లకు వచ్చే పర్యాటకులు ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , టూరిజం శాఖ వారు స్పందించి వెంటనే మరుగుదొడ్లను ప్రారంభించి వాడుకలోకి తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్ బీజేవైఎం నాయకులు కర్క అన్వేష్ చరణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. 27

## రాములోరి సాక్షిగా..గుంటూరుపల్లి "బిసి(మంగళి)బిడ్డ"..కు అవమానం..?

**-మంగలి వారు ప్రసాదాలు పెట్టడం ఏంటని నానా బూతులు తిట్టిన అధికార పార్టీకి చెందిన నేత..**

**-గతంలో బుడగజంగాల కాలానికి చెందిన వ్యక్తిని కుల దూషణ చేసి బాగా కొట్టాడని గ్రామస్థులు ఆవేదన..**

**-జై భీమ్..జై బాపు..జై సంవిధాన్..రాజ్యాంగ పరిరక్షణ కొరకు పాదయాత్ర చేస్తుంటే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు కులదూషణ చేయడం సరికాదు..!**



**సంగెం,ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):**
మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో శ్రీ రామనవమి వేడుకల లో బాగంగా రాముల వారి కళ్యాణం అనంతరం సాయంత్రం గ్రామంలో రామ,లక్ష్మణ,సీత సహిత ఆంజనే యస్వామిని గ్రామంలో ఉరేగింపుగా మేళ తాళాలతో వీధివీధిన తిప్పుతూంటారు. ఇక్కడి వరకు బాగానే ఉన్న..అలా తిప్పే క్రమంలో పాయసం ఫలహారాలు బీసీ మంగళి కులస్తుడు..పంచుతాడు..కాగా అదే గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు కలగజేసుకొని నువ్వు(మంగళి) అగ్రవర్ణముకు చెందినవాడవని, నానా బూతులు తిడుతూ..మా గ్రామ ప్రజలకు మంగలి వారు ప్రసాదాలు పెట్టడం ఎంటని అసభ్య పదజాలంతో పచ్చి బూతులతో రెచ్చిపోయి మీది మీదికి పొయ్యి స్వామి వారి శోభాయాత్రను సైతం ఆపి గొడవకు దిగాడు...కాగా అక్కడ ఉన్న మిగతా గ్రామస్థులు..అ అధికార పార్టీ నాయకుడిని మందలించి ఏదైనా ఉంటే ఉదయం మాట్లాడుదా మని,(మంగళి)కీ గ్రామ ప్రజలు భరోసా ఇచ్చి ఇంటికి పంపిస్తారు .కాగా అ మంగళి తెల్లవారుజామున జరిగిన విషయన్ని తమ కుటుంబ సభ్యులతొ చెప్పి,గ్రామ పెద్దలను ఆశ్రయించి తమకు న్యాయం చేయమని వేడుకోన్నారు .గ్రామ పెద్దలు అ అధికార పార్టీ నాయకుడిని పిలిపించిగా మీరు పిలిస్తే నేను వస్తానా..నాకు రావాల్సిన అవసరం లేదని తనని అడిగే హక్కు గ్రామ పెద్దలకు లేదని కొత్త సర్పంచిని ఎన్నుకున్న తర్వాత మాట్లాడుదాం అని వెల్లిపొయాడని గ్రామస్థులు తెలిపారు....కాగా రాష్ట్ర ప్రభుత్వం జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ కొరకు పాదయాత్ర చేస్తుంటే అధికార కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుడు ఇలా కుల దూషణ చేయడం సరికాదని గతములో కూడా ఈ నాయకుడు బుడగ జంగాల కాలానికి చెందిన ఒక వ్యక్తిని కూడా కుల దూషణ చేసి బాగా కొట్టాడు అని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా ఈ అధికార పార్టీ నాయకుని పై చర్యలు తీసుకొని బిసి మంగళి బిడ్డకు న్యాయం చేయాలని మండలంలో ఉన్న బిసి నాయకులు గ్రామ ప్రజలి అధికారులను వేడుకున్నారు..పూర్తి వివరాలు తెలియాల్సి వుంది..

## రాజ్యాంగ నిర్వీర్యానికి బీజేపీ కుట్రలు

## జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్

**హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం**




**డోర్నకల్ ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వ హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ మండలకేంద్రంలో మంగళవారం జోగ్యా తండా, బొడ్రాయి తండా, పెరుమాండ్ల సంకీస, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు అంబెడ్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించార న్నారు. బీజేపీ కబంధహస్తాల కింద దేశం నలిగిపోకుండా కాపాడాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన పార్టీ అయితే బీజేపీ కేవలం మతపరమైన పార్టీ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణు లు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం, ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలు పరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గండు బాబు, తేజావత్ వెంకన్న, కాశీరాం, సీనియర్ నాయకులు, డాక్టర్ రమేష్, ఆంగోత్ వెంకన్న, తాళ్లపల్లి రాము, పగిడిపాల వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు బుల్లెట్ వెంకట్, దోమల కిరణ్, బండి ఉదయ్,బాలబోయిన వీరబాబు, బంటి, లెనిన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పద్మశాలి కులస్తుల పరామర్శ



**శాయంపేట ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:**
శాయంపేట గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తుడు బండారి మణికంఠ బాసర వేద పాఠశాలలో చదువుకుంటున్నాడు, ఇటీవల పాఠశాలలో విద్యుత్ షాక్కు గురై మరణించాడు, మంగళవారం పద్మశాలి కులస్తులు మృతుడి తల్లిదండ్రులైన బండారి రాజేందర్ కవిత ను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జెసి ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో పద్మశాలి కులం తరఫున అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ శాయంపేట గ్రామ అధ్యక్షుడు బాసని ప్రకాష్ ఉపాధ్యక్షుడు తుమ్మ ప్రభాకర్ కార్యదర్శి బాసని నవీన్ శాయంపేట మండల అధ్యక్షుడు వంగరి సాంబయ్య ప్రధాన కార్యదర్శి సామల ధనుంజయ యువజన విభాగం మండల అధ్యక్షుడు బాసని సాయి తేజ యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టిముక్కుల సుమన్ పద్మశాలి కులస్తులు బాసని మార్కండేయ చిందం రవి వనం దేవరాజు వలుపదాసు వెంకటరమణ కదారి చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ కోర్సులో పరకాల విద్యార్థిని ప్రతిభ

**పరకాల, ఏప్రిల్ 8: (ప్రజాజ్యోతి):**
ఎంబిబిఎస్ కోర్సులో 6 మెడల్స్ సాధించి పరకాల విద్యార్థి ప్రతిభ చూపింది. పరకాలకు చెందిన ఆరెపల్లి పావన సుధ నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ను ఇటీవల పూర్తి చేసింది. కాగా ఎంబిబిఎస్ కోర్సులో ఐదు సబ్జెక్టులలో డిస్టింక్షన్ సాధించిన పావనసుధ ఇటీవల నిర్వహించిన డిగ్రీ ప్రధానంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రసాద్, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా చేతుల మీదుగా మెడలను అందుకుంది. కాగా 6మెడళ్లను అందుకున్న పావన సుధను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పావనసుధ మాట్లాడుతూ ఎమ్మెస్ జనరల్ సర్జన్ పూర్తి చేసి జీవితంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.



# గ్రూప్ 2 ఫలితల్లో పోగుళ్లపల్లి జడ్పీఎస్ఎస్ స్కూల్ టీచర్ రాంబాబు జూనియర్ లెక్చరర్ గా ఎంపిక

## -ఘనంగా సన్మానించిన ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ

**కొత్తగూడ ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలలో పోగుళ్లపల్లిలో జెడ్పీఎస్ఎస్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా చేస్తున్న మద్రి రాంబాబు సెలక్షన్ కావడం ఇట్టి విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ కొత్తగూడ ఎంఆర్సి భవనంలో రాం బాబు సార్ ను ఘనంగా సన్మానిం చారు. ఎంఈఓ మాట్లాడుతూ రాంబా బు మొట్టమొదటగా 2006 డిఎస్సీ లో తొలిసారిగా ఎస్జీటీ గా ఎంపిక అయ్యి మద్రిపల్లి(లక్ష్మీపల్లి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తునే పట్టుదలతో 2012 డిఎస్సీలోనూ స్కూల్ అసిస్టెంట్ గ పదోన్నతి పొంది అప్పరాజు పల్లి, జల్లి జెడ్పీ పాఠశాల లలో విధులు నిర్వహించాడు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 317 లో భాగంగా పోగుళ్లపల్లి జెడ్పీఎస్ఎస్ స్కూల్ కు బదిలీ అయ్యారు అంతటితో నే ఆగకుండా . తన ఆశయ సాధన కోసం గ్రూప్ టు ప్రిపేర్ అయ్యారు 2025 గ్రూప్ ఫలితల్లో జూనియర్ లెక్చరర్ గా సెలక్షన్ అయ్యాడు తధానంతరం ఏటూరు నాగారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియామకం అయ్యాడు. ఇట్టి విషయం తెలుసుకున్న కొత్తగూడ మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ రాంబాబు ను కొత్తగూడ ఎమ్మార్సీలో శాలువ తో సత్కరించి,తన స్వరచన ఆదియోధులు పుస్తకం బహుకరించి ఆదివాసీ ఇప్పపువ్వు లడ్డు తినిపించి అభినందించారు ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ కొమురయ్య, సీ ఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డా. విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 08, (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయ చందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు. ముందుగా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గసభ్యులు, రెడ్ క్రాస్ స్టాఫ్ శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేసినారు. అనంతరం పరకాల నియోజకవర్గ కార్యకర్తలు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయ చందర్ రెడ్డి ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికెట్లు అందచేసి నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ యం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి, రెడ్ క్రాస్ డాక్టర్లు డా . జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.



# అభయ హస్తం కాదు ప్రజల పాలిట భస్మాసుర హస్తం

## -మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్

**బయ్యారం, ఏప్రిల్ 8. (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలోని ప్రజలను ఇందిరమ్మ మంజూరు పత్రాల పేరుతో బురిడీ కొట్టించి దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ధ్వజమెత్తారు. మంగళవారం నామాలపాడు గ్రామపంచాయతీ నందు ఆదివాసి గూడెంలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కలిసి వారి సాధక బాధలను తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టు పేరిట ఇందిరమ్మ ఇళ్ల పేరుతో 2025,జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున నామాలపాడు లోని 115 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించి, మూడు రోజుల తర్వాత సర్వే జరిపించి మరల ఇస్తామని మాయ మాటలు చెప్పి మంజూరు పత్రాలను వెనక్కి తీసుకొని కేవలం 15 మందికి మాత్రమే మంజూరు అయ్యాయని చెప్పి ఈనెల 10వ తారీఖున కేవలం ఇద్దరికీ మాత్రమే మంజూరయ్యాయి అంటూ త్వరలో శంకుస్థాపన చేస్తామంటూ హంగు ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను మొత్తం గ్రామస్తులను మోసగించారని ఇదెక్కడి వింత సంస్కృతి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పైలెట్ ప్రాజెక్టు అంటే ఏదైనా కొత్త పథకాన్ని ప్రారంభించినప్పుడు మొదట అక్కడ మంజూరైన వాటిని అన్నిటిని అందరికీ అందేలా చేసి ఇవ్వాలి కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో 115 మంది లబ్ధిదారులకు అసలు నివసించడానికి ఇల్లు లేకపోయినప్పటికీ మీకు ఇల్లు మంజూరయ్యాయి అని చెప్పి నమ్మబలికి వారికి మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత ఇల్లు మంజూరయ్యాయి అన్న సంతోషంలో చాలామంది లబ్ధిదారులు కొత్త ఇల్లు వస్తుందని ఆనందంలో ఉన్న ఇంటిని కూడా కూల్చి వేసుకొని బాత్రూంలలో పడుకోవడం అనేది దయనీయమైన పరిస్థితి అని ఇటువంటి కల్లబొల్లి మాటలు,గారడి మాటలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లితాయని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు.. అంతేకాకుండా అన్ని అర్హతలు ఉండి అసలు నివసించడానికి పక్కా గృహం కూడా లేకుండా పూరి గుడిసెలలో పెంకుటిండ్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రజాపాలన ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. అంతేకాకుండా ఈ గ్రామపంచాయతీలో 86 మంది లబ్ధిదారుల రేషన్ కార్డు మంజూరుకు అ-ర్హత ఉన్న కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఇదేనా మీ ప్రభుత్వ పనితీరు అని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్న హస్తమని చెప్పుకొని నేడు బస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,బానోత్ మురళీకృష్ణ,శరత్ బాబు, ఏనుగుల ఐలయ్య,వజ్జ భద్రయ్య,పొదుగు సుగుణ ,బాణోత్ లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జర్పుల శ్రీను,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, గణేష్, రాజేష్ ,వీరన్న,ఇర్ప మమత, జగన్,తెల్లం వెంకన్న, బండమీది సంపత్,తొట్టి అనిల్,రాజేష్, రామన్న,, దేవోకి,నవీన్,మహేష్,వికాస్ రేఖ యాకయ్య వెంకట్రాంపురం సోషల్ మీడియా భూక్య రేవంత్ నాయక్, పందుల తరుణ్ పాల్గొన్నారు.



# ఘనంగా చిట్టిరెడ్డి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**శాయంపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):** మండలంలోని పత్తిపాక గ్రామ మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం తన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద బాణసంచా కాల్చి రాజిరెడ్డి చేతులు మీదుగా కేకు కట్ చేపించారు. తన అభిమానులు ఒకరికొకరికి స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘ మండల నూతన కార్యవర్గం ఎన్నిక




**శాయంపేట ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో అఖిలభారత పద్మశాలి సంఘం మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా వంగర సాంబ య్య,ప్రధాన కార్యదర్శిగా సామల విజయ్, జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ, మండల యూత్ అధ్యక్షునిగా బాసని సాయి తేజ, గ్రామ యూత్ అధ్యక్షుడుగా గొట్టు ముక్కుల సుమన్ మండల అధ్యక్షురాలుగా బాసని శాంత, గ్రామ అధ్యక్షురాలుగా దాసరి కల్పన, గ్రామ ప్రధాన కార్యద ర్శిగా బాసని రాణిని ఎన్ను కొని,రాష్ట్ర ,జిల్లా నాయకుల ఆధ్వర్యంలో అఖిలభారత పద్మశాలి సంఘ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు తెలంగాణ ప్రాంతా హనుమ కొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొచ్చు ఆనందం,రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్ ఉపాధ్యక్షులు వెంగళ వేణు గోపాల్, మండల అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## వారసంత వేలం ప్రకటన

**శాయంపేట,ఏప్రిల్ , 8(ప్రజాజ్యోతి):** ప్రతి సోమవారం మండలంలోని పత్తిపాక గ్రామంలో జరిగే వారసంత వేలం వేస్తున్నట్టు స్పెషల్ ఆఫీసర్ బి రంజిత్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉదయం 10.30 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు వేలం నిర్వహించబడునని, ఇట్టి వేలం పాటకు పాల్గొనేవారు డిపాజిట్గా 3000 కట్టి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంపాట దక్కిన వారు 1/2 వంతు డబ్బులు అదే రోజున చెల్లించవలెనని తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## -శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**సంగెం/గీసుగొండ,ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** ఊకల్ హవేలి గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సతీసమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం గీసుగొండ మండల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముల్క ప్రసాద్,జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,ఏడాకుల రాజిరెడ్డి,మోలుగూరి శ్రీనివాస్,ఉట్ల రాసుదరెడ్డి,మరిపూడి రోశయ్య,ఆరకట్ల ప్రవీణ్,గడ్డమిది బాలరాజు,బూరుగుల యుగేందర్,కక్కెర్ల శ్రీనివాస్,కోట శివకుమార్,అల్లం కేదారి,గటికే నాగరాజు,మాడిశెట్టి రాము,చిలువేరి యాదగిరి,మండల శ్రీను,తాళ్లపెల్లి కుమార్,గదం లక్ష్మయ్య,కొమురయ్య,సింగిరెడ్డి అనిల్,కన్నె నాగరాజు,జక్కు చెరాలు,అవనిగంటి సతీష్,ముకుందాం,తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరుకాని వ్యక్తి కి రిమాండ్

**శాయంపేట ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :**
కోర్టుకు సరిగా హాజరుకాని నిందితుడికి పరకాల మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. ఎస్ ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన వడ్డేపెల్లి మహేందర్ 2022 సంవత్సరంలో భార్యతో గొడవపడిన కేసులో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నిందితుడు మహేందర్ కోర్టుకు సరిగా హాజరు కాకపోవడంతో నాన్ బాయిలబుల్ వారెంట్ ఇవ్వగా పోలీసులు అరెస్టు చేసి మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు.


## గరుడ వాహనంపై ఊరేగిన సీతారాముడు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
నగరంలోని రంగశాయిపేటలో గల చారిత్రక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ రామనవమి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం రాత్రి స్వామివారు గరుడ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా మంగళహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీరామనవమి వేడుకలలో గరుడసేవ ముఖ్యమైనది. గరుత్మంతుడే శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు శ్రీరామచంద్రుని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. కార్యక్రమంలో ఆలయ స్థల దాత వద్దిరాజు శ్యాం సుందర్ రావు కుటుంబసభ్యులు, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిళ్ళ వెంకటరామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధరాచార్యులు, ఆలయ ఈఓ యన్ వెంకట్రావు, స్థానిక42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ పద్మ, మహిళా నాయకురాలు మంతిని సునీత, ఉత్సవ కమిటి సభ్యులు, సేవకులు మరియు శ్రీరామ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**-మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్.**



**చెన్నారావుపేట: ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేట మండలం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ అన్నారు..నిన్నరాత్రి వీచిన ఈదురుగాలులకు మండలకేంద్రానికి చెందిన టేకుల గంగమ్మ ఇంటి పైన చెట్టు పడగ ఆమె ఇల్లు పూర్తిగా దెబ్బతినడం వలన గంగమ్మ నిరాశ్రయులయ్యారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు స్థానిక కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తాల్లపెల్లి నర్సయ్య గౌడ్ ఆమె ఇంటి వద్దకు చేరుకొని పరామర్శించారు. అనంతరం ఆయన ఎమ్మార్వో విద్యుత్ ఏఈ గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు వివరించారు.. అధికారులు సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాన్నీ ఆదుకుంటామని అధికారులు తెలిపారు. చేవ వెంకన్న టేకుల కుమారస్వామి బొమ్మకంటి నర్సయ్య సాంబాయ్య మాదాసి ప్రవీణ్ జంగిలి శ్రీను పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యువశక్తి యువజన సంఘం సభ్యులు

**రాయపర్తి ,ఏప్రిల్ , 8 (ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలోఇటీవల అనారోగ్య కారణంతో అకాల మృతి చెందిన గారె యమున కుటుంబాన్ని మంగళవారం యువశక్తి యువజన సంఘం సభ్యులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దాతల సహకారంతో గ్రామ పెద్దల సమక్షంలో బాధిత కుటుంబానికి 24,500 ( అక్షరాల ఇరవై నాలుగు వెల ఐదు వందల రూపాయలు ) ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం అందజేయుటకు సహకరించిన ప్రతి ఒక్క దాతకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఇక ముందు కూడా కొత్త రాయపర్తి లో ప్రతి కుటుంబానికి యువశక్తి యువజన సంఘం అండగా ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామం మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు గారే వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి గారే మధు, ఉపాధ్యక్షులు గారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మా లక్ష్యం

**నర్సంపేట,ఏప్రిల్8, (ప్రజాజ్యోతి):**




తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగాని ప్రవీణ్ కుమార్ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా 3 వ మహాసభలు సమావేశం స్థానిక మేర భవన్ లో ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగాని ప్రవీణ్ కుమార్ , అధ్యక్షులు గన్నారపు రమేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్ల దేవేందర్ రెడ్డి, సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల్ రవి సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు పలాస ప్రసాద్ షేక్ బాష్మియా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గుంపెల్లి మునీశ్వరుడు ఏ టి సి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అక్కెపల్లి రమేష్ గార్లతో పాటు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ఆఫీస్ బ్యానర్స్ కార్యవర్గం జిల్లా కౌన్సిల్ సభ్యుల మధ్య జిల్లా మహాసభలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసేటువంటి కార్మికుల కోసం కార్మికుల చేత కార్మికుల కష్టంతో ఏర్పాటు చేసుకున్న నిధుల ద్వారా నడపబడుతున్నటువంటి కార్మిక శాఖకు కార్మికులే పెద్ద నిధి వారి కష్టం వారి శ్రమే ఆ శాఖలో వస్తున్న నిధులు ,కార్మికులు తమ శ్రమను రక్తంతో నడిపించి అంతస్తులకొద్దీ అందమైన భవనాలు నిర్మిస్తూ, ఆ నిర్మాణాల ద్వారా వస్తున్నటు వంటి 1 % సెస్ ద్వారా జమవుతున్న వందల వేల కోట్ల రూపాయల నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది.భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను గుర్తించి వారికి కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు కార్మికులకు గుర్తింపు పాసు బుక్ లను కూడా మంజూరు చేయడం జరిగింది ఈ పాసు బుక్ ల ద్వారా నిజమైన కార్మికులు ప్రతిరోజు పని స్థలాల వద్ద మేస్త్రి లేదా యజమాని తో హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది ఆ విధంగా 90 రోజులకు పైపడి కార్మికుడు పని దినాలకు హాజరైన కార్మికునికి మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేయవలెనని నిబంధన కూడా యున్నది , ఇటువంటి కార్మికులకు ఒక కార్మిక సంఘాల ధ్రువీకరణ తప్ప ఏ విధమైనటువంటి ప్రభుత్వ ధృవీకరణ ఉండదు కాబట్టి అందునా భవన నిర్మాణ రంగాలలో పనిచేసే టువంటి కూలీలు నూటికి 99 శాతం మంది నిరక్షరాశ్యులు అయి ఉండడం ఉన్న ఒక్క శాతం మందికి కార్మిక శాఖ గురించి, దాని ద్వారా వచ్చే సంక్షేమ పథకాల గురించి అవగాహన లేకపోవడం అవగాహన కల్పించాల్సిన టువంటి అధికారులు ఆ యొక్క కార్మికుల అడ్డాల వద్ద అవగాహన కార్యక్రమాలునిర్వహించకపోవడం ,తద్వారా ఈ కార్మిక శాఖ ద్వారా పొందేటువంటి లబ్ధికి కార్మికులను కాక కార్మికేతరులను (అర్హులు కాని వారు) అందరిని ఈ సంక్షేమ శాఖ నందు సభ్యులుగా నమోదు చేసి , నిబంధనలను తుంగలో తొక్కి, కార్మిక శాఖ ఖజానాను (సంక్షేమ బోర్డు నిధులు ) లూటీ చేయడానికి అనేక విధాలుగా, సంవత్సరాలుగా కార్మిక శాఖలో పనిచేసేటువంటి అధికారులు, ఉద్యోగులు , కొంతమంది వారి వారి సర్కిల్స్ పరిధిలో దళారులను నియమించుకొని అనర్హులైన వారిని కూడా అర్హులుగా చేస్తూ కార్మిక శాఖ గుర్తింపు కార్డులు (లేబర్ కార్డు)మంజూరు చేయడం ద్వారా సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేస్తూ వారికి విడుదల చేయబడేటువంటి నిధుల నుండి కమిషన్ ప్రాతిపదికన దండుకోవడం జరుగుతుంది, ఈ విధానం వల్ల ఎందరో నిజమైన కార్మికులు నష్ట పోతున్నారని అన్నారు. ఈ సంక్షేమ శాఖ ద్వారా కార్మికులకు రావలసిన విద్య ప్రోత్సాహకం, క్రీడా ప్రోత్సాహకం, సాంకేతిక నైపుణ్యాల ప్రోత్సాహకం, వృత్తి నైపుణ్యాల ప్రోత్సాహకం, ఉపాది కల్పన వంటి పథకాలు కోల్పోతున్నారని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకి లేదా ప్రమాదాల్లో అంగవైకల్యం చెందిన కార్మికులకి అందించాల్సినటువంటి పెన్షన్ అనేటు వంటిది ఒకటి ఉన్నదని కూడా కార్మికులకు తెలవని పరిస్థితులలో వారు పూర్తిస్థాయిలో కార్మిక సంక్షేమ ఫలాలను పొందలేకపోతున్నారు, కారణం పైన పేర్కొన్న విధంగా వారు నిరక్షరాశ్యులు అయి ఉండడం ఉన్న కొద్దిపాటి మంది విద్యావంతులు ఆ శాఖపై పూర్తి అవగాహన లేకపోవడం ఈ అవకతవకలకు పూర్తి ఆస్కారం ఇచ్చినట్లు అవుతుంది . ఇటువంటి పరిస్థితుల్లో కార్మిక పక్షాన నిలబడి సంక్షేమ బోర్డు కాపాడుకొని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు అయ్యేలా చూడటమే మా ప్రధాన కర్తవ్యం అన్నారు. సమావేశానంతరం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోవర్ధన్ మియాపురం ,అధ్యక్షునిగా ఎండి యాకూబ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులతో పాటు కార్మికులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

**గణపురం ప్రజా జ్యోతి ఏప్రిల్ 08**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపం చాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు అత్యంత వైభవంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను ప్రీ ప్రైమరీ యూకేజీ క్లాస్ విద్యార్థులు ,ప్రైమరీ ఫస్ట్ క్లాస్ లో అదేవిధంగా ప్రైమరీ 5వతరగతి విద్యార్థులు హై స్కూల్ 6వ తరగతి లోకి ప్రవేశిస్తున్న తరుణంలోవిద్యార్థులకు క్యుమిలేటివ్ రికార్డ్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి, ప్రీ ప్రైమరీ కి నూతన పాఠశాల గదులు ఏర్పరిచి అత్యాధునిక మౌళిక సదుపాయాలతో ""గో బ్యాక్ టు నేచర్"" అనే నినాదంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలనే సదుద్దేశంతో నూతన గదుల ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల,వినయం, విధేయతతో చదువునభ్యసిం చాలని మా పాఠశాల చెల్పూర్ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రదాయనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తుందని ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తు న్నామని, విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి శతశా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయులకు, పోషక మహాశయులైన తల్లిద ండ్రులకు, విద్యాభిమా నులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ, విశ్వం ఎడ్యూటెక్ అబాకస్ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, జిజు భాయ్ ట్రైనర్ రమ్యకృష్ణ తో పాటు మిగతాఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నర్సరీలను సంరక్షించాలి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి**

మండలంలోని భీమదేవరపల్లి, కొత్తపల్లి గ్రామాల నర్సరీలను జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత మంగళవారం సందర్శించారు. నర్సరీలలోని వివిధ రకాల మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఉదయం, సాయంత్రం నీరు పోసి సంరక్షించాలని సూచించారు. రెండు గ్రామాలలో నర్సరీ రిజిస్టర్ లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్యపై ఆరా తీశారు. జెడ్పి సీఈఓ వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరేశం, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన సోద



**పరకాల, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి**

పరకాల మున్సిపల్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్ తండ్రి ఐలయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, వార్డు అధ్యక్షులు లడే శ్రీకాంత్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దని మావోయిస్టుల లేఖ

**కమలాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి న్యూస్**


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
వెంకటాపురం - వాజేడు ఏరియా కమిటీ
పత్రికా ప్రకటన

ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న ఆరు గ్యారెంటీల అమలు జరగలేదని, అటు బిజెపి కేంద్ర ప్రభుత్వం కగార్ పేరుతో చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్లకు కాంగ్రెస్ పార్టీ సహకారం అందిస్తుం దని అలాంటి చర్యలను తక్షణమే మానుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటా పురం, వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత ఒక ప్రకటనలో హెచ్చరిం చారు.కార్యదర్శి శాంత తెలిపిన ప్రకటన లేఖ ప్రకారం.. కర్రెగట్టపై వేట పేరుతో ఇన్ ఫార్మర్లను పంపిస్తున్నారని పోలీసులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకపు ప్రజలు పోలీసుల మాటలను నమ్మి కర్రేగట్ట పైకి రావద్దని విజ్ఞప్తి చేశారు. కగార్ ఆపరేషన్ నుండి తప్పించుకుని ేందుకు కర్రేగట్టపై మేము అమరచిన బాంబులను తెలుసుకునేందుకు పోలీసులు అమాయకులను వేట పేరుతో పంపిస్తున్నారని,తద్వారా అమాయకపు ప్రజలు ప్రాణాలు విడుస్తున్నారని గమనించి ఎవ్వరు కర్రెగట్ట పైకి రావద్దన్నారు. పోలీసులు పన్నుతున్న వలలో పడి అమాయకపు ప్రజలు డబ్బుల ఆశకు ఇన్ ఫార్మర్లుగా మారవద్దని లేఖలో పేర్కొన్నారు.. భూస్వాములు, సామ్రాజ్య వాదులు,నిరంకుశ పెట్టుబడి దారులకు ప్రయోజనాలు చేకూర్చేం దుకు అటవీ భూములను అప్పజెప్పే కుట్టలు చేస్తున్నారని, పోరాటం సాగిస్తే ప్రజాసంఘాల నేతలను అరెస్టు చేయడం సరికాదని లేఖలో పేర్కొన్నారు.

# గంజాయి అమ్ముతున్న యువకుల అరెస్టు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 08, ప్రజా జ్యోతి**

గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగొలు చేసిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెలఫోన్, రెం డు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాల్ పల్లి జిల్లాకు చెందిన మోతే మణికంం(25), కోటగిరి రోహిత్(25)లు సులభంగా డబ్బు సంపాదించాలను కున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద నిందితులు ఆర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున తన వద్ద వున్న గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం మేరకు మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితుడిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విక్రయించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి, ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి



చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, ఆడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టేబుల్ అనిల్, సతీష్,కిరణ్‌లను ఏసిపి అభినందించారు.

### తానంచర్ల గంగాభవాని జాతరలో భక్తులు

## అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి



**మరిపెడఏప్రిల్08(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల గ్రామం లో గంగాభవాని జాతర ఈనెల 20,21,22తేదీలలో అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం పొందాలని ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు రామసహాయం సత్యనారాయణరెడ్డి,తేరా ప్రభాకర్ రెడ్డి, ఆలయ పూజారి యసారపు లింగయ్య తెలిపారు.రామ సహాయం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..కీర్తి శేషులు, ఆలయ స్థలదాతలు ఐన రామసహాయం రంగారెడ్డి ఆలయాన్ని ఏంతో అభివృద్ధి చేసారని వారి కుటుంబ సభ్యులుగా దానిని కొనసాగిస్తూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్, మహబూబాబాద్ మాజీ ఎంపీ కవిత ఆలయ అభివృద్ధికి సహకారం అందించారని అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ప్రస్తుత ఎంపీ బలరాంనాయక్ సహకారం తీసుకుని గ్రామా పెద్దల మరియు అమ్మ వారి భక్తుల సహకారం తో అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఎప్పటిలాగానే రాజకీయ ఫ్లెక్స్ లు,ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేదించామని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచి నీటి క్యాన్లు తెచ్చుకుంటే మంచిదని తెలిపారు.అక్కడ వసతులు కల్పించడానికి పోలీస్, వైద్య ఆరోగ్య , విద్యుత్, పీఆర్ డిపార్ట్మెంట్ అధికారులకు విజ్ఞప్తి చేస్తామని సత్యనారాయణరెడ్డి తెలిపారు .యాదవ సోదరులందరు ఉత్సహంగా పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. గ్రామపెద్దలు రామసహాయం ఆనందరెడ్డి,అజిత్ రెడ్డి, వాసంశెట్టి రమేష్,పాశం నరేష్ రెడ్డి, దిగజార్ల ముఖేష్,వొడపల్లి రామన్న శ్రావణరెడ్డి,తేజావత్ సోమన్న,సీత వెంకన్న,సీత వీరబద్రం,సీత అంజి, తేజావత్ రవి,గుండెపూడి భగవంతచారి,రాచకొండ రామన్న,పాశం వీర రెడ్డి,మేస్త్రి వెంకన్న,యసారపు గణేష్,ఐలయ్య, వేల్పుల ఐలయ్య, పాల్గొన్నారు.

**- మా రక్షణ కోసం బాంబులు పెట్టామని హెచ్చరిక**
**- వాజేడు,వెంకటాపురం ఏరియా కమిటీ పేరుతో మావోయిస్టుల లేఖ**

## వేటపేరుతో ప్రజలు కర్రెగుట్ట పైకి రావద్దు

**వెంకటాపురం,ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పోలీసుల మాయమాటలు నమ్మి ఇన్ఫార్మర్లుగా మారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని,ములుగు జిల్లాలోని తెలంగాణ,చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కర్రెగుట్ట పైకి ప్రజలు ఎవరూ రావద్దని మంగళవారం వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ శాంత పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు.పత్రికా ప్రకటన ద్వారా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయింది.అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూనే ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని మాట్లాడినారు .ప్రజాపాలన అని చెప్పి ప్రజల సమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకొని అవి ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నారని అన్నారు.సామ్రాజ్యవాదుల ,దళారి నిరంకుశ పెట్టుబడిదారుల,భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చడానికి రైతుల,ప్రజల భూములను,


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
వెంకటాపురం - వాజేడు ఏరియా కమిటీ
పత్రికా ప్రకటన
తేది 8 ఏప్రిల్ 2025

ఫారెస్ట్ భూములను ఆక్రమించి అప్పజెపుతున్నాడు. ఆ భూముల కోసం ప్రజలు,ప్రజా సంఘాలు పోరాడుతుంటే వారిపై పోలీసులు లాఠీ చార్జీలు చేసి అరెస్టులు చేస్తూ జైల్లో వేస్తున్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని,ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించలేదని ఒక సంవత్సరం లోపలనే తెలిసిపోయిందని పేర్కొన్నారు. బహుళ జాతి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడానికి బ్రాహ్మణీయ హిందు పాసిస్ట్ బిజెపి కగార్ పేరుతో ప్రజలపై,ప్రజా సమస్యలపై మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కూడా తమ పార్టీపై దాడులు కొనసాగిస్తున్నారని తెలిపారు. కగార్ ఆపరేషన్ పేరుతో చేస్తున్న దాడులలో అనేకమంది మా పార్టీ నాయకత్వం పి. ఎల్. జి. ఏ. తో పాటు సాధారణ ప్రజల వరకు బూటకపు ఎన్కౌంటర్ లో అమరులు అవుతున్నారు. ఇందులో చాలామంది ఆదివాసి ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కగార్ దాడి నుండి రక్షణ పొందడానికి మేము కర్రెగుట్టపై బాంబులు అమర్చినాము. ఈ విషయం ప్రజలకు వివిధ రూపాల్లో తెలియజేసినాము. అయినప్పటికీ కొంతమంది ఆదివాసి,ఆదివాసేతర ప్రజలను పోలీసులు మాయ మాటలు చెప్పి నమ్మిస్తూ,డబ్బులు ఇస్తూ ఆశ కల్పిస్తూ ఇన్ఫార్మర్లుగా మార్చుకొని షికారు(వేట)పేరుతో కర్రెగుట్ట పైకి పంపిస్తున్నారు. మా రక్షణ కోసం అమర్చిన బాంబులలో పడి చనిపోతున్నారు .కొంత మంది గాయపడుతున్నారని తెలిపారు..ప్రజ లారా మీకు పోలీసులు డబ్బులు ఇస్తూ,మాయ మాటలు చెప్పి నమ్మిస్తూ ఇన్ఫార్మర్లుగా మార్చుకుంటారు. పోలీ సుల మాయమాటలు నమ్మి ఎవరో ఇన్ఫార్మర్ గా మారవద్దు కుటుంబాలను కష్టాలపాలు చేసుకోవద్ద ని,పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తారు వారి వలలో పడి కర్రెగుట్ట పైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి



**పరకాల, ఏప్రిల్ 08,ప్రజా జ్యోతి.**
ఈనెల 27వ తారీఖున ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పరకాల మండల పార్టీ అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసుధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన సమన్వయ కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బల్దియా ప్రధాన కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మేయర్

- మేయర్ ఛాంబర్ ప్రాంతంలోని సెల్లార్ తో పాటు వివిధ సెక్షన్ల సందర్శన
- సిబ్బంది విధి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్న మేయర్

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):**
బల్దియా ప్రధాన కార్యాలయంలో మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ఛాంబర్ కింది వైపున గల సెల్లార్ ఏరియాతో పాటు కార్యాలయం లోని ఇన్ వార్డ్ కంట్రోల్ రూమ్, ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్, జనన మరణ ధృవీకరణ సెక్షన్, పెన్షన్ సెక్షన్, అకౌంట్స్ సెక్షన్ లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి జాబ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ ఛాంబర్ ఉన్న సెల్లార్ ప్రాంతంలో మేయర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్కడ పార్కింగ్ చేసి ఉన్న వాహనాల సమాచారాన్ని అడిగి తెలుసుకొని కార్యాలయ సిబ్బంది కార్పొరేటర్ల వాహనాలు కాకుండా ఇతర ప్రయివేట్ వాహనాలు సెల్లార్ లో పార్కు చేయడానికి వీలు లేదని అన్నారు. సెల్లార్ లో ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అనంతరం ప్రధాన కార్యాలయం లోని ఇన్ వార్డులో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి వారు చేపట్టే జాబ్ చార్ట్ ను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించకుండా సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అంకితభా వంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను సందర్శిం చి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులకు వచ్చే అనుమానాలను ఏ విధంగా నివృత్తి చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బర్త్ డెత్ సెక్షన్ లో పర్యటించి జనన మరణ నమోదు సంబంధించిన ఆఫ్ లైన్, ఆన్ లైన్ రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం విధిగా నిర్వహించాలని, నాన్ అవలబిలిటీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తు లతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ అందించే సర్టిఫికెట్ల సంబంధిత సమాచారాన్ని నమోదు చేస్తూ రికార్డు నిర్వహించాలని మేయర్ అన్నారు. అనంతరం పెన్షన్ సెక్షన్ ను సందర్శించి బల్దియా తరపున ఎంతమందికి పెన్షన్ అందజేస్తున్నారు? ఎంతమంది కొత్తగా నమోదు చేసుకున్నారు? సంబంధిత సమాచారాన్ని సూపరిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ లో సిబ్బందికి కేటాయించిన విధి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణలో గల షి టాయిలెట్ ప్రాంతాన్ని మేయర్ పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల అధికారులతో మేయర్ సమావేశమై ఆకస్మికంగా తనిఖీలో గుర్తించిన ఇంజనీరింగ్ పనులు, పరిపాలన భవనాన్ని కలరింగ్ చేయాలని ఆదేశించారు.



కార్యాలయంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సమయ పాలన పాటించాలని అన్నారు. సిటిజన్ చార్టర్ ఖచ్చితంగా అమలు చేస్తూ నగర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం నిర్వహిస్తున్న కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ, నవీకరణ పనులను మేయర్ పరిశీలించి సమర్ధంగా నిర్వహించుటకు ఇంజనీరింగ్ అధికారులు,ఏజెన్సీ ప్రతినిధులకు మేయర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మా రెడ్డి, జే ఏ ఓ జగదీశ్వరి, సూపరిండెం ట్ ఆనంద్ పాల్గొన్నారు.